# హై కమీషన్ ఆఫ్ ఇండియా

## కౌలా లంపూర్

***

## <u>ఇండియా నుండి మలేషియా వెళ్ళిన పనివారికి మార్గదర్శకాలు</u>

మలేషియాలో ఏదైనా చట్టపరమైన ఉపాధిని మీరు తీసుకునేముందు, దయచేసి చట్టానికి సంబంధించిన మరియు పనికి సంబంధించిన వివరాలను సంపాదించండి. ఈ వివరములు మీకు వెబ్ సైట్ www.mohr.gov.my లో ఉంటాయి.

మీకు చాలా దృఢంగా ఇచ్చే సలహా ఏమిటంటే మలేషియాలో మీరు చట్టవిరుద్ధంగా పనిచేయవద్దు, అది మిమ్ములను అరెస్ట్ కి దారితీయటమే కాక, మరియు పనిలోనుండి తొలగించబడటం, మరియు అధిక జరిమానా కూడ చెల్లించవలసివస్తుంది.

ఒకవేళ మీరు భారతీయుడైవుండి మలేషియాలో చట్టబద్ధంగా మీకు ఉపాధి లభిస్తే, దయచేసి ఈ క్రింద యివ్వబడిన సలహాలను జాగ్రత్తగా చదవండి :

1. <u>ఒకవేళ మీరు చట్టబద్ధంగా మలేషియాలో ఉపాధి సంపాదించుకోవాలనుకుంటే, క్రింద యివ్వబడిన దరఖాస్తులు మీకు అవసరం:</u>

- మీ రాష్ట్రంలోని రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ ద్వారా జారీచేయబడిన అర్హతగల పాస్ పోర్ట్ ఖచ్చితంగా మీ వద్ద వుండాలి. ఈ పాస్ పోర్ట్ కనీసం ఆరు నెలల వరకు చెల్లుబాటులో వుండాలి.
- ఢిల్లీ వున్న మలేషియన్ హైకమీషన్ వారి లేదా చెన్నై లేదా ముంబై లో ఉన్న కన్సలేట్లు మీ పాస్ పోర్ట్ మీద ముద్రవేయబడిన అర్హత గల వీసా వుండాలి.
- ఒరిజినల్ డాక్యుమెంట్లతో పాటు విడిగా మీ పాస్ పోర్ట్ మరియు వీసా యొక్క నకలు కాపీ ఎల్లప్పుడూ మీతో వుంచుకోవాలి.
- విదేశీ ఉద్యోగ యజమాని మరియు మీరు సంతకం చేసిన ఉపాధి ఒప్పంద పత్రం మరియు దానిని ఇండియాలో వున్న రిజిష్టర్డ్ రిక్రూటింగ్ ఏజెంట్ చేత ఖచ్చితంగా సంతకము చేయబడిన నకలుమీ దగ్గర వుండాలి.
- అధికారిక రిక్రూటింగ్ ఏజెంట్ ను ఉపాధి ఒప్పందం యొక్క నకలును ఇంగ్లీషులోనే యివ్వమని ఒత్తిడి చేయండి;

- మీరు ఇండియా వదిలేముందు  మలేషియాలో వున్న ఉద్యోగ యజమాని సంప్రదించవలసిన వివరాలను మీతో వున్నాయని నిశ్చయపరచుకొనండి.
- **హెచ్చరిక: ఒకవేళ మీ దగ్గర ఈ పైన చెప్పినటువంటి అవసరమైన దరఖాస్తులు లేకపోతే మీరు మలేషియాలో చట్టవిరోధులై పోతారు, అనగా పైన తెలిపిన అర్హతగలిగిన పాస్ పోర్ట్, మలేషియా హై కమీషన్ నుండి అర్హత కలిగిన ఉపాధి వీసా లేదా కాన్సులేట్ మరియు ఉపాధి ఒప్పంద**

**II.. ఉపయోగకరమైన అదనపు పత్రాలు / సమాచారము**:

- మలేషియా నుండి మీ పైకము పంపించటానికి వీలుగా భారతదేశములో వున్న ఒక బ్యాంకులో ఎన్.ఆర్.యి సేవింగ్స్ ఖాతా తెరవండి.
- మలేషియా లోవున్న స్థానిక నియమాలు, పని చేసే విధానము మరియు జీవన పరిస్థితుల గురించి అవగాహన కలిగివుండండి.
- క్రింద తెలిపిన పూర్తి చిరునామా మరియు సంబంధిత వివరాలను దగ్గర వుంచుకొనండి:

మీతో హై కమీషన్ ఆఫ్ ఇండియా, కౌలాలంపూర్ వుంచుకొనండి. ( చిరునామా: హై కమీషన్ ఆఫ్ ఇండియా, నెం.2, జలాన్ తమాన్ ద్యూత, ఆఫ్ జలాన్ ద్యూత, 50480, కౌలా లంపూర్. టెలిఫోన్ 00-603-20933510/00-603-20959749. ఫ్యాక్స్: 00-603-20922752].

( ii ) మలేషియన్ లేబర్ డిపార్ట్ మెంట్ హాట్ లైన్ : 00-603-88891111, 88865135

(iii) మలేషియన్ ఇమ్మిగ్రేషన్ డిపార్ట్ మెంట్ ఆపరేషన్ రూమ్: 00-603-8880555/56

**హెచ్చరిక:**

అర్హత కలిగిన వీసా మరియు ఉపాధి ఒప్పందం, అర్హత కలిగిన పాస్ పోర్టు లేకుండా ఇండియా వదలవద్దు.

(iv) మీతో ఎటువంటి మాదకద్రవ్యాలు లేదా నిషేధించబడిన వస్తువులు తీసుకువెళ్ళటం లేదని నిశ్చయపరచుకొనండి. మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకుంటే కనక తీవ్రమైన నేరము అనగా చెరసాల లేదా మరణశిక్షకు లోనవుతారు.

(v) మలేషియాకి ప్రయాణిస్తున్నప్పుడు ఎవరైనా తెలియని వ్యక్తుల వద్ద నుండి ఏదైనా పార్సిల్ తీసుకోవద్దు. ఒకవేళ మీకు తెలిసిన వ్యక్తులనుండి పార్సిల్ తీసుకున్నా, బాగా క్షుణ్ణంగా ఎటువంటి మత్తు లేదా మాదక ద్రవ్యాలు

వున్నాయోమోనని పరిశీలించండి. లేకపోతే, అది మిమ్ములను మలేషియాలో దిగినపుడు తీవ్రమైన ఇబ్బందులకు దారి తీయవచ్చు.

<u>మలేషియాలో దిగినపుడు</u>:

- నివాస అనుమతి లేదా గుర్తింపు కార్డు, లేబర్ కార్డు పొందండి.
- ఇండియాలో సంతకము చేయబడిన ఉపాధి ఒడంబడిక నకలును మరియు మీ పాస్ పోర్ట్ ను తెలియని వ్యక్తికి యివ్వవద్దు. ఒకవేళ ఉపాధి కల్పించే వ్యక్తి మీ పాస్ పోర్ట్ తీసుకుంటే, దానికి సంబంధించిన ఫోటోకాపీని అన్ని వేళలా మీతో వున్నదని నిశ్చయం చేసుకొనండి.
- మలేషియాలో వున్నసమయములో ఏదైనా ఉపాధి ఒప్పందం లేదా ఖాళీ కాగితము మీద ఎటువంటి సంతకము చేయరాదు.
- పనిలో ఎటువంటి సమ్మెలు లేదా కలహాలకు పోరాదు. ఇవి స్థానిక కార్మిక నియమాల క్రింద చట్టవిరోధముగా పరిగణించబడి, మిమ్ములను అరెస్ట్, చెరసాలలో వేయటం లేదా తీసివేయటం జరుగుతుంది.
- వేతనము చెల్లించకపోవటం లేదా చెల్లింపులో ఆలస్యము లేదా పరిహారము, లేదా ఏదైనా ఇతర సమస్యలు మొదలైనవాటిని గురించి కౌలాలంపూర్ లో వున్న భారతీయ హై కమీషన్ కు ఫిర్యాదు చేయవచ్చు.

<u>మీతో పాటు ఎల్లప్పుడూ వుంచుకోవలసిన అతి ముఖ్యమైన సమాచారము</u>

మీరు ఎల్లప్పుడూ మీ పాస్ పోర్టు మరియు వీసా యొక్క అన్ని పేజీల ఫోటో కాపీని మీతో వుంచుకోవాలి ( అసలైన పాస్ పోర్టును విడిగా )

- ఒకవేళ మీరు పాస్ పోర్టు ను పోగొట్టుకొనినట్లయితే, వెంటనే భారతీయ హై కమీషన్ కు అనగా పాస్ పోర్టు నంబరు, తేదీ మరియు యిచ్చిన ప్రదేశము, మీ పేరు మరియు ఉపాధి కొరకు ఆ దేశములోనికి అడుగు పెట్టిన తేదీ మొదలైన వివరములతో తెలియచేయండి.
- ఉపాధి ఒప్పందాన్ని పొరపాటున కూడా పోగొట్టుకోకండి. ఎల్లప్పుడూ అలాంటి కాపీని మీతో వుంచుకొనండి.
- భారతదేశములో వున్న మీ కుటుంబం యొక్క టెలిఫోన్ నంబర్లు మరియు సంప్రందించవలసిన వివరములను మీతో వుంచుకొనండి మరియు మీ భారతీయ ఏజెంటు గురించి కూడా జాగ్రత్తగా వుంచుకొనుట వలన ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు సంప్రదించవచ్చు.

- మీరు మలేషియాకి వెళ్ళేముందు దయచేసి మీ పాస్ పోర్టు యొక్క ఫోటోకాపీ, ఉపాధి ఒప్పందం, భారతీయ రిక్రూటింగ్ ఏజెంట్ మరియు మలేషియా ఎంప్లాయర్ సంబంధిత వివరములు మీ కుటుంబానికి యిచ్చి వెళ్ళండి. ఒకవేళ మీరు మలేషియాలో పోగొట్టుకున్న కేసులో ఇది మీకు చాలా ముఖ్యంగా పనికివస్తుంది.
- మీ పూర్తి పేరు, చిరునామా మరియు మీ విదేశీ ఎంప్లాయర్ టెలిఫోన్ ఫ్యాక్స్ నంబరు మొదలైన వాటిని మీరు భారతదేశము విడిచిపెట్టే ముందు ఖచ్చితంగా మీ దగ్గర వుండాలి.
- ఒకవేళ మీరు మలేషియాలో దిగిన తరువాత మీ విదేశీ ఎంప్లాయర్ వున్న ప్రదేశాన్ని కనుగొనలేకపోతే, వెంటనే హై కమీషన్ ఆఫ్ ఇండియా వారిని సంప్రందించండి.
- మలేషియాలో వున్న కంపెనీ లేదా మీకు స్పాన్సర్ చేస్తున్న ఏజెన్సీ వారు కాకుండా వేరెవరైనా వ్యక్తి లేదా సంస్థనుండి మీకు తాత్కాలికముగా లేదా శాశ్వతముగా ఏదైనా ఉపాధి అవకాశము లభిస్తే పొరపాటున కూడా అంగీకరించవద్దు.
- మీ వీసా లేదా ఉపాధి ఒప్పందం గడువు పూర్తవకముందే తిరిగి దానిని నవీకరించండి. ఒకవేళ మీరు సెలవు మీద ఇండియాకు వస్తున్నట్లయితే, మీ వీసా యొక్క గడువు తేదీ మరల మలేషియాకు తిరిగివెళ్ళు పర్యంతం వరకు పూర్తవకుండా చూసుకొనండి.

  ఎల్లప్పుడూ మీ పాస్ పోర్టు అర్హతలో వుందో లేదో చూసుకొనండి. గడువు పూర్తవటానికి రెండు నెలలముందే అటు హై కమీషన్ ఆఫ్ ఇండియా, కౌలాలంపూర్ లేదా భారతదేశములో వున్న రీజనల్ పాస్ పోర్టు ఆఫీసు ( ఆర్ పి ఓ ) వారిచేత క్రమబద్ధీకరించుకొనండి.

<u>మలేషియా లో పనుల నియమావళి:</u>

- మీరు మలేషియాకు వచ్చే ముందు, అక్కడ మలేషియాలో అంతకుముందు పని చేసిన లేదా చేస్తున్న వారి నుండి మలేషియాలో వున్న పని వేళలు మరియు పనుల నియమావళి గురించి తెలుసుకొనండి.
- ముందే మీరు ఏర్పరచుకున్న అభిప్రాయాలతో రావద్దు, మరియు మీరనుకున్నట్లుగా జరగకపోయినా లేదా మీరూహించినట్లుగా అక్కడ పరిస్థితులు లేనట్లయితే తిరిగి రావటానికి కూడ సిద్ధపడి వుండాలి.
- స్పాన్సర్ కనుక సహకరించకపోతే, ఇండియాకు తిరుగు వీసా సంపాదించటం చాలా కష్టం మరియు మీరు చాలా కాలం చట్టపరంగా పోరాడవలసివస్తుంది లేదా దేశాంతరపు సెంటర్ లో వుంచబడటం లేదా చెరసాలనుండి బయటకు రావటం కూడా కష్టమవుతుంది.

- యజమాని తో విభేధము వచ్చిన కేసులో, యజమాని మిమ్ములను పనిలోనుండి తీసివేస్తున్నాను అని ప్రకటించకముందే, దయచేసి మీ దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్ లేదా కార్మిక ఆఫీసు ఆతరువాత హైకమీషన్ ను కలవండి. ( మరియు ఒకవేళ మీరీమధ్యే మలేషియా వచ్చినట్లయితే మీ రిక్రూటింగ్ ఏజెంట్ ను) ఫోన్ లో సంప్రదించండి.
- పనివారితో సమ్మె చేయించటం మలేషియాలో చట్ట విరుద్ధం.
- మీ పాస్ పోర్ట్ కాపీ, స్పాన్సర్ లేదా కంపెనీ వివరములు మరియు ఇండియా లేదా మలేషియా వారి రిక్రూటింగ్ ఏజెంట్ ( పూర్తి పేరు, పూర్తి చిరునామా, టెలిఫోన్ లేదా ఫ్యాక్స్ నంబర్స్ ), సంబంధిత స్నేహితులు మరియు మలేషియాలో నివసిస్తున్న దగ్గర బంధువుల వివరాలు మలేషియాలో దిగినసమయానికి మీ వద్ద వుండాలి. ఇచ్చే సలహా ఏమిటంటే మీరు మలేషియాకు వెళ్ళకముందు ఈ వివరాల కాపీని ఇండియాలో వున్న మీ కుటుంబ సభ్యులకు యివ్వటం మంచిది.
- మీరు మలేషియాలో దిగిన వెంటనే, మీ పూర్తి నివాస చిరునామా మరియు మలేషియాలో వున్న సంబంధిత నంబర్లు ఇండియాలో వున్న మీ కుటుంబానికి యివ్వండి.

మీరు వేటన్నిటితో క్షుణ్ణంగా సిద్దపడితేనే కానీ మలేషియాకు రండి,అంతే కానీ మీ రిక్రూటింగ్ ఏజెంట్ చెప్పిన మాట మీద ఆధారపడి మాత్రం రావద్దు.

ప్రజల ఆసక్తి మేరకు ఈ ఆదేశాన్ని మలేషియాలో మున్న హై కమీషన్ ఆఫ్ ఇండియా వారు జారీ చేయటమైనది.